Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

8 Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 179 | Wednesday : 25.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :179 | బుధవారం 25 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్: 9440815774



## బూతులతో నెట్టు కొస్తానంటే కుదరదు రేవంత్ రెడ్డి

- తెలంగాణకు శనిలా, శాపంలా మారిన రేవంత్ రెడ్డి
- పదేళ్ల కేసీఆర్ పాలనలో సాధించిన అద్భుత ప్రగతిని తక్కువ చేసి చూపి రాష్ట్ర ప్రజలను అవమానించారు.
- పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ ఎడారిగా మారితే ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం దేశం నెంబర్ వన్ ఎలా అవుతుంది రేవంత్ రెడ్డి
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

ప్రభుత్వ కార్యక్రమని మరిచి.. తెలంగాణ సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అడ్డగోలు వ్యాఖ్యలు చేసి సీఎం రేవంత్‌రెడ్డి తన చిల్లర బుద్ధిని ప్రదర్శించాడని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. తెలంగాణకు శనిలా, శాపంలా మారిన రేవంత్ రెడ్డి 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అనే రీతిలో పదేళ్ల కేసీఆర్ పాలనలో సాధించిన అద్భుత ప్రగతిని తక్కువ చేసి చూపి రాష్ట్ర ప్రజలను అవమానించారని - మిగతా3లో

# జులై 1 నుంచి ఇంటింటికీ వెళ్లాలి

- ఏడాది పాలనపై వివరించాలి
- ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు ఆదేశం
- పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్‌కి కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరం
- రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణ
- ప్రతి మండలంలో అన్నక్యాంటీన్లు
- 6,497 మినీ అంగన్‌వాడీలను అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్
- మంత్రి వర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌కి కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరం సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ విషయం అర్థమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం ఏర్పాటు చేద్దామని చెప్పారు. సున్నితమైన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు మంత్రి - మిగతా3లో



## ఆర్జేడీ జాతీయ అధ్యక్షుడిగా లాలూ ప్రసాద్ యాదవ్

ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో లాలూ ప్రసాద్ పునఃనియామకం


## 'ఇక బీజేపీలో చేరికా?' కుండబద్దలు కొట్టేసిన శశీథరూర్

"ప్రధాని మోదీ చొరవతో.. ఇతర దేశాలతో భారత్ సంబంధాలు మెరుగుపడ్డాయి.



## రైల్వే టికెట్ ఛార్జీల పెంపు.. జులై 1 నుంచి అమల్లోకి!

రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు



# తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు

- కొంతమంది బీఆర్ఎస్, బీజేపీ నేతలు రేవంత్‌రెడ్డిని చూసి కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు
- కేంద్రంలో ఉన్నవారు కూడా తమపై విమర్శలు చేస్తున్నారు
- రూ.2లక్షల్లోపు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని అన్నామని.. అలాగే చేశాం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు సీఎం రేవంత్‌రెడ్డి తీసుకెళ్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. రేవంత్‌రెడ్డిలా వ్యవసాయంపై ఇంత సాహసోపేతమైన నిర్ణయం ఎవరూ తీసుకోలేదని అన్నారు. కొంతమంది బీఆర్ ఎస్, బీజేపీ నేతలు రేవంత్‌రెడ్డిని చూసి కళ్లలో నిప్పు లు పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్రంలో ఉన్నవారు కూడా తమపై విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రూ.2లక్షల్లోపు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని అన్నామని.. అలాగే చేశామని గుర్తుచేశారు. తమను విమర్శించే హక్కు బీఆర్ఎస్, బీజేపీ నేతలకు లేదని చెప్పారు. బీజేపీ కూడా కేంద్రంలో రూ. 4లక్షలు రుణమాఫీ చేయాలని సవాల్ విసిరారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఐదు నెలల వరకు కూడా రైతుబంధు వేయలేదని.. కానీ ఇప్పుడు తమ ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా తొమ్మిది రోజుల్లోనే రూ.9వేల కోట్ల రైతు భరోసా ఇచ్చామని ఉద్ఘాటించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. - మిగతా3లో

## కేసీఆర్ కుట్రలతోనే తెలంగాణ ప్రాజెక్ట్‌లు

# ఆగిపోయాయి



- సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్
- రాష్ట్రం దివాలా తీస్తే.. ఆ ముగ్గురూ సంపన్నులెలా అయ్యారు
- రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశాం
- వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారు
- రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యా
- రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తాం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

హైదరాబాద్: రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు. రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం ఇవాల్టితో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేల కోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. గోదావరి జలాలపై రాష్ట్ర అసెంబ్లీలో చర్చ పెడతాం.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిద్ధమా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ప్రాజెక్ట్‌ల పేరు, ఊరు మార్చి కేసీఆర్ లక్ష కోట్లు కొల్లగొట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు సీమాంధ్ర పాలకులు తెలంగాణను ఏడారిగా మార్చారని కేసీఆర్ అన్నారని చెప్పారు. తాను చంద్రబాబుతో ఉండాలనుకుంటే టీడీపీలోనే ఉండేవాడినని.. తెలంగాణ కోసమే రాహుల్‌గాంధీ ఆశీస్సులతోనే కాంగ్రెస్‌లోకి వచ్చానని ఉద్ఘాటించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన 18 నెలల కాంగ్రెస్ పాలనను బేరీజు వేయాలని సూచించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. ఇవాళ(మంగళవారం) సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ చెప్పాకే బనకచర్లపై ఏపీ ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్ట్‌లు ఆగిపోవడానికి కారణం ఎవరని ప్రశ్నించారు. కేసీఆర్ కుట్రలతోనే తెలంగాణ ప్రాజెక్ట్‌లు ఆగిపోయాయని ఆరోపించారు. ప్రాజెక్ట్‌లు కొట్టుకుపోవడానికి కారణం కేసీఆర్ కాదా అని నిలదీశారు. రైతుల ఆశీర్వాదంతోనే తాను చిన్న వయస్సులో సీఎం అయ్యానని ఉద్ఘాటించారు. భూమి కేంద్రంగానే సాగిన జీవితం.. తెలంగాణ - మిగతా3లో

# కాలువ పనులు పరిశీలించిన జిల్లా పరిషత్





**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 24:**
వీ.కోటమండలం బోయచిన్నాగనపల్లి గ్రామంలో జడ్పీనిధులతో మంజూరైన డ్రైనేజీ కాలువ పనులను స్థానికులు ప్రారంభించినారు. ఈ పనులను చిత్తూరు జిల్లాపరిషత్ చైర్మన్ జి శ్రీనివాసులుసయానా పర్యవేక్షించి పనులను పరిశీలించినారు. సిమెంట్ కాలువల నాణ్యతలో ఎక్కడ రాజీ పడకూడదని పటిష్టంగా నిర్మాణం చేపట్టాలని గుత్తేదారును కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్మన్‌తో పాటు సర్పంచ్ జయప్ప ఎంపీ టీసీ నారాయణస్వామి గ్రామస్తులు గుణ మునియప్ప దాము నరసింహులు తదితరులు పాల్గొన్నారు. వీకోట మండలం ఎస్. బండపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించిన రామమూర్తి భార్య అనితమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. వివిధ కారణాల వలన ఇటీవల కాలంలో మరణించిన ఉద్యోగస్తుల కుటుంబాలలో కారుణ్యనియామకాల కింద వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ నియామక పత్రాలు జిల్లా పరిషత్ చైర్మన్ జి శ్రీనివాసులు చేతుల మీదుగా పంపిణీ చేసినారు.



## 'ప్రెస్', 'పోలీస్' ఆర్మీ స్టిక్కర్‌ల పై స్పెషల్ డ్రైవ్..!!

### సంబంధంలేని వారు స్టిక్కర్లు వినియోగిస్తే చర్యలు..

### – కత్తి శ్రీనివాసులు ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్

**బంగారుపాళ్యం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 24:**



బంగారుపాళ్యం మండల కేంద్రంలో కొందరు వారికీ సంబంధంలేకున్నా తమ వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' ఆర్మీ మరియు అర్టీవో అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు అదేశాల మేరకు సిబ్బందితో కలసి స్థానిక మండల కేంద్రంలోని బస్సు స్టాండ్ వద్ద వెహికల్ చెకింగ్ చేసి ప్రెస్, పోలీస్, ఆర్మీ మరియు ఆర్టివో స్టికర్స్ వేసుకొన్న సంభంధంలేని వ్యక్తుల వాహనాలను గుర్తించి వాటిపై స్టికర్శ్ను చేరిపివేసి పై వాహ నాలకి ఎం.వి యాక్ట్ చట్టం ప్రకారం సుమారు 10 వాహనాలకి రూ 2000/- వరకు జరి నానా విధించడం జరిగింది. పై విధంగా ఎవరైనా 'ప్రెస్', 'పోలీస్' విధులతో సంబంధం లేని వారు వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్ట వ్యతిరేకమని పోలీసు వారు తెలియజేశారు.

## విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేసిన చెక్కునత్తం మణి



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 24:**
కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ కనమపచర్లపల్లి ఎంపీపీ పాఠశాలలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆశీస్సులతో విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లితండ్రులు ప్రభుత్వంకి ధన్యవాదములు తెలియచేసి తల్లికి వందనం పథకం మా జీవితాల్లో వెలుగులు నింపింది. జీవితాంతం రుణపడి ఉంటామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, యూనిట్ ఇంచార్జి కనకరాజు, పార్టీ అధ్యక్షులు బీరప్ప, పోస్టుమాన్ తిమ్మప్ప, దేవేంద్ర, శరవణ, వెంకటేష్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి బీసీ హాస్టల్ ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎంపీ గురుమూర్తి తీవ్ర ఆగ్రహం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 24:**
శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ బాలుర బీసీహాస్టల్‌లో కలుషిత ఆహారం కారణంగా పలువురు విద్యార్థులు అస్వస్థతకుగురైన ఘటన పై తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు. ఈ ఘటనలో సుమారు 16 మంది విద్యార్థులు అనారోగ్యానికిలోనై శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌కి తరలించబడ్డారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఢిల్లీలో ఉన్న ఎంపీ గురుమూర్తి చరవాణి ద్వారా స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్యపరిస్థితిని వాకబుచేశారు. అనంతరం జిల్లా బీసి సంక్షేమశాఖ అధికారితో మాట్లాడిన ఎంపీ విద్యార్థులకు మెరుగైనవైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఘటన కు దారి తీసిన కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వహాస్టళ్లలో పిల్లలకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్యధోరణి సహించారనిదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలసిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలలో ఆరోగ్యకరమైన వాతావ రణం ఉండేలా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ స్వాగతం పలికిన కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 24:**
శ్రీకాళహస్తి శ్రీజ్ఞానప్రసూనాంబికాదేవి సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి వారిసేవలో పాల్గొనడానికి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తిపుణ్యక్షేత్రానికి విచ్చేసినపటాన్ చెరువు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే. బీజేపీ నేత నందీశ్వర్ గౌడ్ బీజేపీరాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలాఆనంద్ ఆయనకు ఘనంగాస్వాగతం పలికిదర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకున్న అనంతరంవారికి శేషవస్త్రం కప్పివేద ఆశీర్వచనంతో పాటు వాయులింగేశ్వరుని చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేడమైనది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్, ప్రముఖ పారిశ్రామికవేత్త దామెర హరి, జిల్లా కార్యదర్శి,అసెంబ్లీ పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, చెందు, డిల్లీ, నాని, సిద్ధూ, గిరిధర్ సాయి, రమేష్, ఆలయాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 24:**
శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపాదామోదరం రెడ్డి ఆధ్వర్యంలో



డిసిసి అధ్యక్షులు బాలగురవంబాబు కలిసిస్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నటు వంటి బీసీ హాస్టల్ విద్యార్థులను పరామర్శించి సంబంధిత అధికారులుమరియు వైద్యులతో సంప్రదించి విద్యార్థులకు మెరుగైన వైద్య అందించాలని దీనికి కారణమైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది. డిసిసి అధ్యక్షులు బాలగురువం బాబు మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యం వల్లే విషఆహారం పిల్లలకు పెట్టడం జరిగిందని, ఇటువంటి నిర్లక్ష్యం ధోరణిని వీడాలని తెలియజేశారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరు లని భారతదేశ భవిష్యత్తు వారేనని, విద్యార్థులపై అధికారుల వైఖరి ఖండించ దగినదని దీనికి కారుకులైనటువంటి అధి కారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీముల్లా, గురుమూర్తి, దేవదానం, దాస రిరత్నం, మురళి, బాబు, సురేంద్ర రెడ్డి, ఆంటోనీ, నవీన్, చందు, శంకర్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఐదు మందికి గాయాలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 24:**
ట్రాక్టర్ బోల్తాపడి 5మంది గాయపడ్డ సంఘటన మంగళవారం చౌడేపల్లి మండలంలో చోటు చేసుకుంది. చౌడేపల్లి బోయకొండ ప్రధానరహదారిలో ఊటూరువద్ద ఓ ట్రాక్టర్ పొలాల్లోకి అదుపుతప్పి వెళ్లి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో సోమలమండలం బోనమందకుచెందిన గంగాదేవి 45భవాని 32 నందిని35 కీర్తన 4 ఖుషి4లకు గాయాలయ్యాయి వారిలో గంగాదేవి నందినిల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. వారందరినీ స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం 108 సేవల ద్వారా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా వీరుబోయ కొండ గంగమ్మ దర్శనార్థంవచ్చి తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్ఐ నాగేశ్వరరావు సిబ్బందితో వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు.

## టిడిపి మండల ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీకర్



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 24:**
అన్నమయ్యజిల్లా పీలేరుమండల టిడిపి ప్రధాన కార్యదర్శిగా పశువులేటి లక్ష్మీకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత రెండు పర్యాయాలు మండల ప్రధాన కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారు. తనపై నమ్మకం ఉంచి తనకు మరో సారి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పలువురి మృతికి సంతాపాన్ని తెలియజేసిన ఎమ్మెల్యే



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 24:**
పలమనేరుపట్టణానికి చెందిన సిఎంసీ మిల్ యజమాని అన్నయ్యశెట్టి సోమవారం సాయంత్రం మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న శాసనసభ్యులు అమరనాథ రెడ్డి టీడీపీనాయకులతో కల సివెళ్లి ఆయనభౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుం బీకులను పరామర్శించి తన సానుభూతి ని వ్యక్తపరిచారు. అదేవిధంగా వీ.కోట మండలం ఎస్. బండపల్లి కి చెందిన లేట్. రామ్మూర్తి నాయుడు భార్య అనిత మృతి చెందడంతో ఆమె భౌతిక కాయనికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబీలను పరామర్శించారు. ఈ సంతాప కార్యక్రమంలో నాయకులు రంగనాథ్, కిషోర్‌గౌడ్, రాంబాబు, బిఆర్సి కుమార్, ఖాజా, మాభాషా తదితరులున్నారు.

## త్రిపుల్ ఐటీ కి పుది పట్ల విద్యార్థులు ఎంపిక



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 24:**
చౌడేపల్లిమండలం పుదిపట్ల ఉన్నతపాఠ శాలలో పదవతరగతి చదివినముగ్గురు విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన త్రిపుల్ఐటీకి ఎంపికైనట్లు ప్రధానఉపాధ్యాయురాలు పద్మజ తెలిపారు. 10వ తరగతి పాసైన జశ్విత పూజిత మనోజ్ కుమార్లు త్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయ బృందం ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు అసౌకర్యం కలిగించే చర్యలు వద్దు
## మోడల్ పాఠశాలల ఏర్పాటు పై డీఈఓకు సూచించిన ఎమ్మెల్యే

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 24:**
మోడల్ పాఠశాలల ఏర్పాటుతో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్‌రెడ్డి డిఈఓకు సూచించారు. మోడల్ పాఠశాలల ఏర్పాటుతో పలు పాఠశాలలు విలీనం చేయడం మూలంగానియోజకవర్గంలోని



మూడు చోట్ల విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని మంగళవారం సమస్యను డీఈవోకు ఫోన్ చేసి తెలియజేశారు. ప్రధానంగా పలమనేరు మండలంలోని పాలమాకులపల్లి, వి.కోట మండలంలోని ఎర్రినాగేపల్లి, బైరెడ్డిపల్లి మండలంలోని మూగనపల్లిలలో సమస్యత లెత్తిందని దీంతో విద్యార్థులతల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. కాబట్టి ఈ సమస్యను ఇప్పటికే జిల్లా కలెక్టర్ మరియు విద్యా శాఖ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. విద్యార్థులకు ఏమాత్రం అసౌకర్యం లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని డిఈఓకు ఆయన వివరించారు. ఇక అదే విధంగా పెద్దపంజాణి మండలంలోని హైస్కూల్ అప్ గ్రేడ్ అయినప్పటికీ అక్కడ తగినంత సిబ్బంది లేదని వర్క్ అడ్జస్ట్మెంట్‌లో ద్వారా సిబ్బందిని కేటాయించాలని సూచించారు.

### పురుగులు పట్టి ఈగలు ముసురుతున్న
## అపరిశుభ్రమైన చికెన్ అమ్మకాలు
### ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు




**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 24:**
పలమనేరు పట్టణం గుండుబాయి సర్కిల్ వద్ద ఓ చికెన్ షాప్ నందు ఈగలు ముసిరి పురుగులు పట్టి చెడిపోయిన అపరిశుభ్రమైన చికెన్‌ను ప్రజలకు అంటగట్టుతున్నారని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మాంసాహారం తింటే రోగాలు రావా, ప్రజలకు ఊరికే ఇవ్వరు కదా డబ్బులు కట్టి రోగాలను ఇంటికి ఆహ్వానించడమే అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. ఘటనపై స్పందించి అధికారులు ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చేయాల్సిందిగా కోరుతున్నారు ప్రజలు.

## ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరి

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 24:**



అన్నమయ్యజిల్లా పీలేరు ద్విచక్రవాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని పీలేరు ఎస్సై లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని ద్విచక్ర వాహన దారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. యువత వాహనాలను అధికవేగంతో నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## పలమనేరు నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎంపిక



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్24:**
పలమనేరులో మంగళవారం మధ్యాహ్నం 12గం,లకు బహుజనసమాజ్ పార్టీ పలమనేరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జి శివాడిగో విందు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమూరు గుర్రప్ప (రిటైర్డ్ జడ్జి)మరియు అతిథులుగా చిత్తూరుజిల్లా అధ్యక్షులు పి.సురేంద్రబాబు, జిల్లా ఇన్చార్జిలు, బ్రాహ్మణపల్లి లోకనాథం, జిల్లా కోశాధికారి ఆఫీస్ సెక్రటరీ మద్దెల బాబు, హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బహుజనుల సమస్యలకు రాజ్యాధికారం లేకపోవడమేనన్నారు. అధికశాతంగా ఉన్న బహుజన కులాలు పాలితులుగా ఉండబట్టే తక్కువ శాతంగా ఉన్న ఆధిపత్య కులాలు పాలకులుగా మారినిత్యం మనపై దౌర్జన్యాలు, హత్యలు, హత్యాకాండలు చేస్తూనే ఉన్నారని కావున మనంపాలకులుగా మారాలన్నారు. అందుకోసం బహుజన సమాజ్ పార్టీని నిర్మాణపరంగా బలోపేతం చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పలమనేరు అసెంబ్లీ కమిటీని ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు, మునిరత్నం, అసెంబ్లీ ఇంచార్జి అమర్ నారాయణ, అసెంబ్లీ ఉపాధ్యక్షులుజంగం దొరస్వామి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పి, చంద్ర, పెద్దపంజాని మండల అధ్యక్షులు వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# జులై 1 నుంచి ఇంటింటికీ వెళ్లాలి..

-మొదటిపేజీ తరువాయి

మండలితో చర్చించారు. పలు అంశాలపై చర్చించిన తర్వాత మంత్రివర్గం ఆమోదం తెలపింది. మున్సిపల్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని రెండో విడత భూసేకరణను ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్ర ‹4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఓకే చెప్పింది. టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్%-%1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరూ మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలంగాణలో అనుమతి లేని ప్రాజెక్టులు.. తెలంగాణ వాళ్లు అనుమతి లేని ప్రాజెక్టులను కూడా కడుతున్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇంకా చాలా ప్రాజెక్టులను వాళ్లు కడుతున్నారని తెలిపారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని ఆదేశించారు. పోలవరం %-% బనకచర్ల ప్రాజెక్టుపై మనం దశల వారిగా ముందుకు వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేంద్రప్రభుత్వం ఏం చెబుతుందో దాని ఆధారంగా మనం నిర్ణయం తీసుకుందామని వివరించారు. ఈ ప్రాజెక్టులు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. రెవెన్యూ సమస్యలను ఏడాదిలోపు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ సంబంధిత సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అన్నక్యాంటీన్లను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. అన్న క్యాంటీన్లను మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకోవడానికి ఒక కమిటీని వేయాలని చంద్రబాబు సూచించారు. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే కొంటున్నామని స్పష్టం చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ. 250 కోట్లు కేటాయించామని అన్నారు. పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకు, మామిడి, కోకో పంటల రైతులను ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తేమ శాతం ఎక్కువ ఉందనే కారణంతో పొగాకుకు మార్కెట్‌లో డిమాండ్ తక్కువ ఉన్నా మనం చొరవ తీసుకుని రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. చేసిన మంచిని చెప్పుకోవటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు విఫలమవుతున్నారని



ప్రశ్నించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూనే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతును ప్రోత్సహించాలని సూచించారు. డిమాండ్‌కు తగ్గట్లుగా వాణిజ్య పంటలు వేసేలా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకును ఇంత పెద్దమొత్తంలో కొనుగోలు చేయటం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. అమరావతిలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా కన్వెన్షన్ కేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 6497 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తామని అన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు ఏపీలో పర్యాటక అభివద్ధిపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. సీఆర్డీఏ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వానికి సంబంధించి... 2019కు ముందు ఆరేళ్ల అనుభవ దారు ఎవరు ఉంటారో వారికే నష్టపరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ఏడాది పాలనపై సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జులై 1వ తేదీ నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని నిర్దేశించారు సీఎం చంద్రబాబు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని ముందుకు వెళ్లాలని కోరారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్లు రాజధానిలో లా యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి సంబంధిత భూమి వాళ్లకు లీజ్‌కు ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది.

# కేసీఆర్ కుట్రలతోనే తెలంగాణ ప్రాజెక్టులు ఆగిపోయాయి

-మొదటిపేజీ తరువాయి

రైతాంగ జీవితమని అభివర్ణించారు. భూమి చుట్టూనే తెలంగాణలో పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు. వ్యవసాయం దండగ అనే పరిస్థితి నుంచి.. వ్యవసాయం పండగ అనే పరిస్థితి తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రైతులకు ఉచిత విద్యుత్ అందించింది కాంగ్రెస్ పార్టీనే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత రైతులేనని తేల్చిచెప్పారు. కేసీఆర్ ఎగవేసిన రైతు భరోసా నిధులను తాము ఇచ్చామని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.20,600 కోట్లతో రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. రైతుబంధు ఇచ్చేందుకు నాడు భూములు అమ్మారని ఆరోపించారు. రుణమాఫీ కోసం అవుటర్ రింగ్ రోడ్డును కూడా అమ్మేశారని మండిపడ్డారు. గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం పోరాటాలు జరిగేవని అన్నారు. ఇప్పుడు నోటిఫికేషన్లు వాయిదా వేయాలని అభ్యర్థులు పోరాటాలు చేస్తున్నారని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

**వ్యవసాయాన్ని పండగ చేశాం..**

'రైతు భరోసాని తొమ్మిదిరోజుల్లోనే రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. 1600రైతు వేదికల వద్ద 71లక్షల మంది రైతులు సంబరాలు చేసుకుంటున్నారు. వ్యవసాయం దండగ అనే పరిస్థితుల నుంచి పండగ చేశాం. మా మొదటి ప్రాధాన్యం రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులు. ఎన్నికలప్పుడు 2లక్షల్లోపు రైతు రుణమాఫీ చేస్తాం అని చెప్పాం. చెప్పినట్లే 25లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేశాం. కేసీఆర్ వరి వేస్తే ఉరి అని చెప్పారని... మేం వరి కొనుగోలు చేస్తాం అని చెప్పాం. పండించి ప్రతి గింజను కొనుగోలు చేశాం. సన్న వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేశాం. కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కేన్సర్ బారిన పడేశారు. శకుని మామకు శనీశ్వర అల్లుడు దొరికిండు. రూ.8లక్షల కోట్ల అప్పులు చేసి కేసీఆర్ రాష్ట్రాన్ని మాకు ఇచ్చారు. భూములు అమ్ముకుని జేబులు నింపుకున్నారు. హరీష్‌రావుకు మొయినాబాద్‌లో, కేటీఆర్‌కు జన్వాడలో, కేసీఆర్‌కు గజ్వేల్‌లో ఫామ్‌హౌస్ ఎలా వచ్చింది. కేసీఆర్ కుటుంబ సభ్యులు శ్రీమంతులు ఎలా అయ్యారు. రాష్ట్రం ఎందుకు దివాళా తీసింది. నేను వచ్చాక 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు నిరూపిస్తా. కేసీఆర్ పదేళ్లలో మీరు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పండి. మేం చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా కేసీఆర్. కాళేశ్వరం పేరిట మీరు లక్ష కోట్లు దోచుకున్నారు. మేం రైతుల కోసం లక్ష 40వేల కోట్లు ఖర్చు చేశాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

**కేసీఆర్‌వీ కుట్రలు, కుతంత్రాలు..**

'కేసీఆర్ కుట్రలు, కుతంత్రాలతో కృష్ణా నదిపై మొదలు పెట్టిన ఏ ప్రాజెక్టును పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్ట్ గోదావరిలో కొట్టుకుపోవడానికి కేసీఆర్ అవినీతి కారణం కాదా. నిన్ను ఉరి తీసినా తప్పులేదని అక్కడి రైతులు అంటున్న మాట వాస్తవం కాదా. లక్ష కోట్లు కొల్లగొట్టి వేల కోట్లు చేరబట్టారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చ పెడదాం వస్తావా. తేదీ చెప్పండి అదే రోజు అసెంబ్లీ పెడదాం. నువ్వు ఇచ్చిన సలహాతోనే కదా బనకచర్ల దరిద్రం దాపురించింది. రాయలసీమను రతనాల సీమ చేస్తా అన్న సన్నాసి నువ్వు కాదా కేసీఆర్. నీ అల్లుడితో మాట్లాడించడం కాదు.. నువ్వు చర్చకు రా. స్పీకర్‌కు లేఖ రాయి.. అసెంబ్లీలో చర్చిద్దాం. ఒక రోజు కృష్ణాపై, మరో రోజు గోదావరి నీళ్లపై చర్చిద్దాం. కృష్ణాలో 512 టీఎంసీల నీరు ఏపీకి రాసిచ్చింది, తెలంగాణకు 299 టీఎంసీలకు ఒప్పుకున్నది నువ్వు కాదా. ఏపీ పట్టిసీమ కట్టింది, రాయలసీమ ఎత్తిపోతలకు జీవో ఇచ్చింది నీ హయాంలో కాదా. తెలంగాణకు మరణ శాసనం రాసింది నువ్వు కాదా. నీకు మొహం చెల్లక ఫాంహౌస్‌లో పడుకున్నావ్. బీఆర్ఎస్ చచ్చిన పాము. అది ఇంకా అధికారంలోకి రాదు. మీరు ఏపీకి సహకరిస్తే సుప్రీంకోర్టుకు వెళ్తామని కేంద్ర ప్రభుత్వానికి చెప్పి వచ్చాం. రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసాన్ని ముందుకు తీసుకెళ్తాం. యువకులను ఆదుకుంటాం. 2033వరకు మేమే అధికారంలో ఉంటాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆర్‌ఆర్‌ఆర్‌కు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్ :** హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ) ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ సూపర్ గేమ్ ఛేంజర్‌గా ఈ ప్రాజెక్టును భావిస్తున్నారు. మె?త్తం 350 కి.మీ రహదారిని రెండు భాగాలుగా నిరిస్తున్నారు. ఇప్పటికే ఉత్తర భాగం పనులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. టెండర్లు ఆహ్వానించారు. తాజాగా దక్షిణ భాగపై కీలక అప్డేట్ వచ్చింది. రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ ప్రతిపాదనలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రోడ్లు, భవనాల విభాగం రూపొందించిన మూడు ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కిలోమీటర్ల పొడవైన ఎలైన్‌మెంట్‌కు తుది ఆమోదం లభించింది.మంత్రివర్గం ఆమోదించిన దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ చౌటుప్పల్ ( ఉమ్మడి నల్గొండ జిల్లా) వద్ద ప్రారంభమై, వివిధ ప్రాంతాల గుండా ప్రయాణించి సంగారెడ్డి జిల్లాలో ముగుస్తుంది. ఈ మార్గం అనేక మండలాలను, గ్రామాలను కలుపుతూ వెళ్తుంది. ఇది భవిష్యత్తులో ఈ ప్రాంతాల్లో అభివృద్ధికి దోహదపడుతుంది. ఉత్తర భాగం ఎలైన్‌మెంట్‌కు ఇప్పటికే ఆమోదం లభించింది. ఇప్పుడు దక్షిణ భాగానికి కూడా గ్రీన్ సిగ్నల్ రావడంతో ఆర్ఆర్ఆర్ ప్రాజెక్ట్ మరింత వేగవంతం కానుంది. తదుపరి చర్యలుగా భూసేకరణ ప్రక్రియ, ఆఖరీ తయారీ, నిధుల సమీకరణ వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఆర్ఆర్ఆర్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ప్రాంతాలు సమగ్రాభివృద్ధి చెందడంతో పాటు, రాష్ట్రంలో రవాణా వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని నిపుణులు



అభిప్రాయ పడుతున్నారు.హైదరాబాద్ నగరం చుట్టూ రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి రీజనల్ రింగ్ రోడ్డు ఒక కీలక ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ నగరానికి దూరంగా ఉన్న ప్రాంతాలను కలుపుతూ, వివిధ జాతీయ రహదారులను అనుసంధానిస్తుంది. రీజినల్ రింగు రోడ్డు నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ గుండా వెళ్లకుండానే వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణించడం సాధ్యమవుతుంది. ఇది ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. నగరంలోకి వచ్చే భారీ వాహనాల సంఖ్య తగ్గుతుంది, తద్వారా నగరం లోపల ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. రింగ్ రోడ్డు వెంట కొత్త పారిశ్రామిక, వాణిజ్య కేంద్రాల ఏర్పాటుకు అవకాశం లభిస్తుంది

## తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు

-మొదటిపేజీ తరువాయి

9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేస్తామంటే కొందరు నేతలు నమ్మలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. పాత పథకాలు కొనసాగిస్తూనే కొత్త పథకాలు తెస్తున్నామని వెల్లడించారు. ఏడాది కాలంలోనే రేవంత్ ప్రభుత్వం రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రైతులను మరువబోమని చెప్పారు. తమ ప్రభుత్వం ఇంకా చాలా పథకాలు తీసుకురాబోతుందని ఉద్ఘాటించారు. సంక్షేమ పథకాలు అమలు చేసిన తర్వాతనే తమకు ఓటు వేయమని అడుగుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

**రైతుల కోసం బీఆర్ఎస్ ఏమి చేయలేదు: భట్టి విక్రమార్క**

ఈరోజు దేశ చరిత్రలో లిఖించదగిన రోజని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తొమ్మిది రోజుల్లోనే రూ.9000 కోట్లు రైతుల ఖాతాల్లో వేయడం దేశ చరిత్రలో ఇంతవరకు ఎక్కడ జరగలేదని చెప్పారు. 'వ్యవసాయం అంటే కాంగ్రెస్. వ్యవసాయం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్టులు కట్టిందే కాంగ్రెస్. రైతుల కోసం ఉచిత కరెంట్‌ని, గిట్టుబాటు ధరను తెచ్చిందే కాంగ్రెస్. హరిత విప్లవాన్ని తెచ్చిందే కాంగ్రెస్. ఏ రాజకీయ పార్టీ వ్యవసాయం, రైతుల గురించి ఆలోచించలేదు. రైతుల కోసం బీఆర్ఎస్ ఏమి చేయలేదు. అందరి ఖాతాల్లో రూ.9000 కోట్లు వేస్తామని చెప్పామని.. అలానే వేశాం' అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు

## బూతులతో నెట్టు కొస్తానంటే కుదరదు రేవంత్ రెడ్డి




-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. ఎన్నికల్లో అడ్డమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయలేక, ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుంటే ఎటూ పాలుపోక నిరాశ నిస్పృహలతో పాలనలో కూడా ప్రతి రోజూ అబద్ధాలు, బూతులతో నెట్టుకొస్తాని రేవంత్‌రెడ్డి అనుకుంటే కుదరదన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుపై భరోసా లేక విధి లేని పరిస్థితుల్లో రైతు భరోసా వేసి తానే రైతులకు ఛాంపియన్ అనే బిల్డప్ ఇస్తే ఎవరు నమ్ముతారు రేవంత్ రెడ్డి? అంటూ మండిపడ్డారు. దేశంలోనే మొదటిసారిగా రైతులకు పెట్టుబడి సాయం చేయాలని ఆలోచించి.. రైతుబంధు మొదలు పెట్టి రూ.80వేల కోట్ల అన్నదాతల అకౌంట్లలో వేసి వ్యవసాయాన్ని పండగలా చేసిన కేసీఆర్‌ను ఉరి తీయాలని ఉన్మాదిలా మాట్లాడుతావా ? తెలంగాణ నిన్ను క్షమించదు రేవంత్ రెడ్డి అన్నారు. రూ.లక్ష కోట్లే ఖర్చుకాని కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్షకోట్ల అవినీతి జరిగిందంటే ప్రపంచం నవ్విపోతున్నదని.. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ ఎడారిగా మారితే ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం దేశం నెంబర్ వన్ ఎలా అవుతుంది రేవంత్ రెడ్డి ? అంటూ నిలదీశారు. అధికారంలోకి వచ్చినాక కనీసం ఒక చెక్ డ్యామ్ కట్టావా? ఓ కాలువ తవ్వావా? ధాన్యం ఉత్పత్తి పెరగటానికి రేవంత్ రెడ్డి ? పదేళ్ల కేసీఆర్ పాలనలో పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి 2 లక్షల కోట్లు ఖర్చు పెట్టి 44 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తేనే కదా ధాన్యం ఉత్పత్తి.. రూ.3కోట్ల టన్నులను తాకింది రేవంత్ రెడ్డి ? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులకు రూ.4వేలకోట్ల ఖర్చు పెట్టి ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్ళిచ్చే పని చేశామన్నారు. ఇరిగేషన్‌శాఖలో ఈ వివరాలు ఉన్నాయని.. అధికారులను అడిగి తెలుసుకోవాలని హితవు పలికారు. అధికారంలో ఉండి సీఎం స్థానంలో ఉండి, సభా నాయకుడిగా వ్యవహరిస్తున్న నీకు అసెంబ్లీ సమావేశాల ఏర్పాటుకు ప్రతిపక్షం డిమాండ్ చేయాల్సిన పని లేదని తెలియదా? అని మండిపడ్డారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై ఏ వేదిక మీదనైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని.. నీ ద్రోహాన్ని గణాంకాలతో సహా నిరూపించి తెలంగాణకు చేస్తున్న మోసాన్ని బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. కృష్ణా నదిపై సమైక్య పాలకులు 299 టీఎంసీల మేరకే ప్రాజెక్టులు ప్రతిపాదించినందుకే కదా? ఆ మొత్తంలో నీటిని వాడుకునేందుకు తాత్కాలిక ఒప్పందం కుదిరిందని ఎన్నిసార్లు వాస్తవాలు చెబుతున్నా.. పని గట్టుకుని బురద జల్లే నీ మూర?త్వాన్ని అర్థం చేసుకోనంత అమాయకులు తెలంగాణ ప్రజలు కాదన్నారు. మేడిగడ్డలో కుంగిన రెండు పిల్లర్లకు మరమ్మతులు చేయని దద్దమ్మవి నువ్వు.. ఇప్పుడు అన్నారం, సుందిళ్ల కూడా కూలిందని అంటున్నావని.. అది నోరా.. మోరా ? అంటూ తీవ్రంగా స్పందించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలపై, ఉద్యోగ నియామకాలపై అదే పనిగా అబద్ధాలు చెబితే అవి నిజాలై పోతాయా? అని నిలదీశారు. దమ్ముంటే చిత్తశుద్ధి ఉంటే ఇసుమంతైనా నిజాయితీ ఉంటే రూ.30 లక్షలు మంది కౌలు రైతులకు ఇస్తానన్న రైతు భరోసా ఇచ్చి మాట్లాడు మాట్లాడాలని సవాల్ విసిరారు. సన్న వడ్లకు బోనస్‌ను రైతుల అకౌంట్లలో వేశానని బోగస్ మాటలు చెప్పొద్దని.. నిజాయతీ ఉంటే రూ.1200 కోట్ల బోనస్ బకాయిలు అకౌంట్లలో వేయాలని.. పిల్లి శాపాలకు ఉట్లు తెగయనే విషయాన్ని గ్రహించాలని సీఎం రేవంత్‌కు సూచించారు. గెలిచిన వాడు రాజు.. ఓడిపోయిన వాడు రావణాసురుడు అంటున్నాని.. రాహుల్ గాంధీ రావణాసురుడేనా ? ఉన్మాదంలో ఏం మాట్లాడుతున్నావో అర్థం కాదని.. హామీల గురించి ప్రశ్నిస్తున్నందుకు బూతులతో చెలరేగుతున్నా సంయమనాన్ని కోల్పోమన్నారు. ఇచ్చిన హామీలు అమలయ్యేదాకా వెంటపడుతూనే ఉంటాయమని.. అబద్ధాల పుట్టను బద్దలు కొడుతామని స్పష్టం చేశారు

## మరో కొత్తరెండు మున్సిపాల్టీలు

**హైదరాబాద్ :** ష్ట్రంలో కొత్తగా రెండు మున్సిపాలిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సంగారెడ్డి జిల్లాలోని ఇంద్రేశం, జిన్నారం గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జిన్నారం, ఇంద్రేశం ప్రాంతాలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. ఈ ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, జనాభా పెరుగుదల, పారిశ్రామిక అభివృద్ధి వంటి అంశాల నేపథ్యంలో ఈ డిమాండ్ తెరపైకి వచ్చిందిఈ రెండు గ్రామాలు పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి. పటాన్ చెరు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం. ఇక్కడ అనేక పరిశ్రమలు ఉండటం వల్ల జనాభా పెరుగుదల అధికంగా ఉంది. దీంతో ప్రాథమిక సదుపాయాలు, పట్టణీకరణ అవసరాలు పెరిగాయి. ఈ ప్రాంతాలు హైదరాబాద్ నగరానికి ఆనుకుని ఉండటం, ఇక్కడ పెద్ద ఎత్తున పారిశ్రామిక కార్యకలాపాలు సాగడం, రియల్ ఎస్టేట్ రంగంలో గణనీయమైన వృద్ధి కనిపించడంతో, పట్టణ అవసరాలు గ్రామ పంచాయతీల పరిధిలో తీర్చడం కష్టతరంగా మారింది. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను మెరుగుపరచడానికి మున్సిపల్ హోదా అవశ్యకతను స్థానిక ప్రజలు, నాయకులు తెరపైకి తీసుకొచ్చారు.మున్సిపాలిటీలుగా మారితే నిధుల కేటాయింపులు పెరుగుతాయని.. తద్వారా అభివృద్ధి వేగవంతం అవుతుందని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో అమీన్‌పూర్, బొల్లారం, తెల్లాపూర్ వంటి సమీప గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలుగా మారినందున జిన్నారం, ఇంద్రేశం కూడా మున్సిపాలిటీలుగా మారాలని డిమాండ్ బలంగా వినిపించింది. ఈ నేపథ్యంలోనే జిన్నారం, ఇంద్రేశం గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో పాటుగా ఇస్నాపూర్ మున్సిపాలిటీని కూడా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీల్లో కమిషనర్లతో పాటు వివిధ విభాగాల్లో 316 పోస్టుల భర్తీకి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ప్రభుత్వ నిర్ణయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న డిమాండ్ నెరవేరిందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు గ్రామాలు మున్సిపాలిటీలుగా ఏర్పడటం వల్ల ఈ ప్రాంతాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని, మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు.

## విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వెంటనే స్పందన



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 24:** శ్రీకాళహస్తి బీసీ బాలురవసతి గృహంలోని పదాహరు మంది విద్యార్థులు మంగళ వారం ఉదయం తిఫిన్ తిన్న తర్వాత పాఠశాలకు వెళ్లిన వెంటనే వాంతులు చేయడం ప్రారంభించడంతో అనుమానాస్పద ఆహార విషపూరితత కారణంగా అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలిసిన వెంటనే ఉపాధ్యాయులు, వార్డెన్ అప్రమత్తమై విద్యార్థులను శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలియగానే శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సంఘటనపై సమగ్ర వివరాలను తీసుకున్నారు. ఆయన వైద్య అధికారులను సంప్రదించి, బాధిత విద్యార్థులకు అత్యుత్తమ చికిత్సను వెంటనే అందించాలంటూ ఆదేశించారు. వైద్యుల తక్షణ సూచనలు తీసుకుని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని,ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కారణాలను నిర్ధారించాల్సిందిగా వసతిగృహ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నిర్లక్ష్యం తేలితే కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, వైద్యులు, అధికారులు అందించిన సమాచారం ప్రకారం, మొత్తం పదహారు మందిలో కేవలం ఒక విద్యార్థిమాత్రమే తీవ్రమైన లక్షణాలు చూపించగా,మిగిలిన15 మంది విద్యార్థులు నిలకడగా ఉన్నారని తెలిపారు. ఆ విద్యార్థి పరిస్థితిని నిత్యం పర్యవేక్షిస్తు న్నామని, అవసరమైన అన్ని వైద్యసేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులతో స్వయంగా ఫోన్ ద్వారా మాట్లాడిన ఎమ్మెల్యే,రేపు వసతిగృహానికి స్వయంగా వచ్చి భోజన నాణ్యత, వసతులపై తనిఖీ చేస్తానని చెప్పారు. గత రెండు రోజులుగా విజయవాడలో ముఖ్యమంత్రి, మంత్రులతో సమావేశాల్లో పాల్గొన్నా, ఈ ఘటనపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటూ, బాధితుల పట్ల పూర్తి శ్రద్ధ వహిస్తున్నామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం తమ కెప్పుడూ ప్రాధాన్యతేనని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## బిజెపి నాయకుడు ఆర్ మురళి
## పేద పిల్లల చదువులకు చిరు సహాయం

**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 24:**





భారతీయ జనతాపార్టీ వరదయ్యపాలెం మండల ఉపాధ్యక్షుడు బి సుబ్రహ్మణ్యం, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బి యేసు కోరిన కోరికమేరకు బిజెపినాయకుడు ఆర్ మురళి (శరవణా స్వీట్స్ అండ్ బేకరీ యజమాని) కాంభాకం పంచాయతీ లో ఎస్టీకాలనీ ఎస్సీ కాలనీ రామిరెడ్డి పాలెంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు80 మంది పేద పిల్లలకు ఒకటవ తరగతి నుండి 5వతరగతి వరకు విద్యార్థులకు నోటుపుస్తకాలు పలకలుబల పాలు పెన్సిల్లు రబ్బర్లు షార్నర్లు ఉచితంగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ మురళి మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ మోడీజీ చేస్తున్న అనేక సంక్షేమ కార్య క్రమాల్లో భాగంగా నావంతు చిరుసహాయం చేయదలసి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్‌కళ్యాణ్ వారు చేస్తున్న సేవలకు భద్దుడు నైనా వంతు ఉడతాభక్తిగా సేవ చేస్తున్నాను. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్య కర్తలు పాల్గొనడం జరిగినది.

# పొగాకు వినియోగంతో క్యాన్సర్ ముప్పు
# వైద్యాధికారి డాక్టర్ బి.ద్వైత

**వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 24:** స్విమ్స్ ఆధ్వర్యంలో వరదయ్యపాళెం 2, మరదవాడ గ్రామాల్లో ఉచితక్యాన్సర్ స్క్రీ నింగ్ బీడీ, సిగరెట్, గుట్కా లాంటి పొగాకు ఉత్పత్తుల వినియోగంతో నోటిక్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉందని వరదయ్యపాళెం వైద్యాధికారి డాక్టర్ బి.ద్వైత తెలిపారు. టీటీడీకి చెందిన తిరుపతి శ్రీవెంకటేశ్వర వైద్యవిజ్ఞానసంస్థ (స్విమ్స్)ఆధ్వర్యంలో మంగళవారం వరదయ్యపాళెం పిహెచ్‌సి పరిధిలోని వరదయ్యపాళెం-2, మరదవాడ గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాలమేరకు జిల్లావైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సులద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటిక్యాన్సర్ పరీక్షలు, మహిళలకురొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భా శయముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు,పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. వరదయ్యపాళెం పిహెచ్‌సి పరిధిలో.. జూన్ 26న సంతవేలూరు, కదూరు. బుచ్చినాయుడు కండ్రిగ పిహెచ్‌సిపరిధిలో జూన్ 27నఆళత్తూరు, ఎన్పీ కోట.జూన్ 30న గాజుల పెళ్లూరు, పుత్తేరి.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సల ర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్య భాను, డాక్టర్ పద్మావతి, జడ్పీటీసీ కె.వెంకటే శ్వర్లు, డీవీఎంసీ మెంబెర్ గుత్తిత్యాగ రాజు, సర్పంచ్ జ్యోతి, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, కార్యదర్శి బసి రెడ్డి, హెచ్‌ఎం రమణయ్య, స్థానిక నాయకులు యుగంధర్ రెడ్డి, ఎం.నిర్మల్, వినోద్ కుమార్, పిహెచ్ ఎన్ ఎస్.శాంతి, సిహెచ్ వోలు ఎస్.కృష్ణమ రాజు, కె.స్వప్న, ఏఎన్ ఎంలు జి.శాంతకుమారి, కె.సునీత, మెర్సీ, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## ఎంపీడీవో కార్యాలయం ఎదుట సచివాలయ ఉద్యోగులు నిరసన

**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 24:** వీ.కోటమండలం స్థానికమండల పరిషత్ కార్యాలయం ఎదుట మండల సచివాల య ఉద్యోగులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ఇటీవల వార్డు, మండల సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియను చేపట్టింది. ప్రభుత్వం నిబంధనలలో భాగంగా జీవో నెంబర్ 5 ప్రకారం సొంతమండలాలలో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా బయటమండలాలకు బదిలీ కావాలని సూచించింది. దీనికి నిరసనగా మండలం పరిధిలోని సచివాలయ సిబ్బంది స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుటనిరసన కార్యక్రమంచేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో సొంత మండలంలో వేరే గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న తమను బయట మండలాలకు బదిలీ చేస్తే కుటుంబపోషణ భారం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమసమస్యను సానుకూలంగా స్పందించి సొంత మండలంలోనే వేరే గ్రామ పంచాయతీ సచివాలయులకు తమను బదిలీ చేయాలని ఈ మేరకు కలెక్టర్‌కు తమ సమస్యను తెలియజేస్తూ ఎంపీడీవో ఈశ్వరన్‌కు వినతిపత్రం సమర్పించారు.



# స్పోర్ట్స్

# చెలరేగిన బెన్ డకెట్.. తొలి టెస్టులో భారత్ ఓటమి

**లీడ్స్:** అండర్సన్- తెందూల్కర్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఓటమిపాలైంది. టీమ్‌ఇండియా నిర్దేశించిన 371 పరుగుల లక్ష్యాన్ని ఆతిథ్య జట్టు 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ బెన్ డకెట్ (149బీ 170 బంతుల్లో 21 ఫోర్లు, 1 సిక్స్) భారీ శతకం బాదాడు. జాక్ క్రాలీ (65), జో రూట్ (53లిబీ 84 బంతుల్లో 6 ఫోర్లు) హాఫ్ సెంచరీలు సాధించారు. బెన్ స్టోక్స్ (33బీ 51 బంతుల్లో 4 ఫోర్లు) రాణించాడు. చివర్లో జేమీ స్మిత్ (44బీ 55 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) దూకుడుగా ఆడాడు. భారత బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 2, శార్దూల్ ఠాకూర్ 2, రవీంద్ర జడేజా ఒక వికెట్ పడగొట్టారు. రెండో ఇన్నింగ్స్‌లో 21/0 ఓవర్‌నైట్ స్కోరుతో ఐదో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్.. తొలి సెషన్‌లో ఒక్క వికెట్టూ కోల్పోకుండా 96 పరుగులు చేసింది. రెండో సెషన్‌లో ఆతిథ్య జట్టు 152 పరుగులు చేసి నాలుగు వికెట్లు కోల్పోయింది. జాక్ క్రాలీ, తర్వాత వచ్చిన ఓలీ పోప్ (8)ని ప్రసిద్ధ్ కృష్ణ వరుస ఓవర్లలో పెవిలియన్‌కు పంపాడు. క్రాలీ, డకెట్ తొలి వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన డకెట్ 121 బంతుల్లోనే శతకం పూర్తి చేసుకున్నాడు. సెంచరీ తర్వాత మరింత జోరు పెంచి ఆడాడు. అయితే, టీ విరామానికి ముందు డకెట్, హ్యారీ బ్రూక్ (0)లను శార్దూల్ ఠాకూర్ వరుస బంతుల్లో ఔట్ చేయడంతో భారత్ పోటీలోకి వచ్చింది. అయితే, స్టోక్స్, రూట్ నిలకడగా ఆడి ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. జడేజా బౌలింగ్‌లో స్టోక్స్ వెనుదిరిగినా రూట్, జేమీ స్మిత్ జట్టును విజయతీరాలకు చేర్చారు.



# రిషభ్ పంత్.. భారత్ నుంచి ఒకే ఒక్కడు!

ఇంటర్నెట్ డెస్క్: లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా ఇంగ్లాండ్, టీమ్‌ఇండియా మధ్య జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ చరిత్ర సృష్టించాడు. మొదటి, రెండో ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు సాధించాడు. ఇలా ఒక టెస్ట్ మ్యాచ్‌లో రెండు సెంచరీలు సాధించిన మొదటి భారత వికెట్ కీపర్‌గా, ప్రపంచంలో రెండో వికెట్ కీపర్‌గా నిలిచాడు. లీడ్స్ టెస్ట్‌లో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రిషభ్ పంత్.. మొదటి ఇన్నింగ్స్‌లో 178 బంతుల్లో 75.28 స్ట్రైక్‌రేట్‌తో 134 పరుగులు సాధించాడు. ఇందులో 12 ఫోర్లు, 6 సిక్స్‌లున్నాయి. రెండో ఇన్నింగ్స్‌లో 140 బంతుల్లో 84.29 స్ట్రైక్‌రేట్‌తో 118 పరుగులు చేశాడు. ఇందులో 15 ఫోర్లు, 3 సిక్స్‌లున్నాయి. ఇలా ఒకే టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో రెండు సెంచరీలు.. వికెట్ కీపర్ విభాగంలో పంత్‌కంటే ముందు కేవలం ఆండీ ఫ్లవర్ మాత్రమే చేశాడు. ఈ జింబాబ్వే ఆటగాడు 2001లో హరారే వేదికగా దక్షిణాఫ్రికాపై ఆడిన ఓ టెస్ట్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో 142 రన్స్ సాధించాడు. రెండో ఇన్నింగ్స్‌లో 199 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.



భారత బ్యాటర్లలో సునీల్ గవాస్కర్ మూడు సార్లు, రాహుల్ ద్రవిడ్ ( రెండు సార్లు ఈ ఫీట్ సాధించారు. భారత్ తరఫున మొట్టమొదట విజయ్ హజారే.. 1948లో ఆస్ట్రేలియా మీద ఒకే టెస్ట్ మ్యాచ్‌లో రెండు సెంచరీలు చేశాడు. అలాగే పంత్‌కంటే ముందు దక్షిణాఫ్రికా మీద 2019లో రోహిత్ శర్మ (%=శీష్ట్రత్ ాష్ణుతీఋ%), 2015లో అజింక్య రహానే (%ూాయిఅఅనిఋ ఋష్ణుఅవ%), 2014లో ఆస్ట్రేలియా మీద విరాట్ కోహ్లీ (%ఎఱతీఫ్ ఖశీష్ట్రశ్రీఱ%) ఇలా ఒకే మ్యాచ్‌లో రెండు సెంచరీలు చేశారు. మొత్తంగా భారత బ్యాటర్ల జాబితాలో ఏడో వ్యక్తిగా పంత్ స్థానం సంపాదించుకున్నాడు.

**వరుసగా మూడో సెంచరీ!**

అయితే ఇంగ్లాండ్ గడ్డ మీద భారత్ తరఫున ఈ రికార్డు సాధించింది ఇప్పటి వరకు ఒక్క రిషభ్ పంత్ మాత్రమే. అలాగే పంత్‌కిది ఓ రకంగా వరుసగా మూడో సెంచరీ అవుతుంది! ఈ టెస్ట్ మ్యాచ్‌కంటే ముందు ఐపీఎల్ లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మీద పంత్ 118 పరుగులు చేశాడు. ఇప్పటి వరకు 44 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన పంత్ 8 సెంచరీలు చేశాడు. ఇందులో రెండు తాజాగా లీడ్స్ టెస్ట్‌లోనే సాధించాడు.

## వసీం అక్రం, షేన్ వార్న్ కాదు!.. నన్ను భయపెట్టింది ఆ బౌలరే: గంగూలీ



భారత క్రికెట్‌లో తమకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న ఆటగాళ్లలో సౌరవ్ గంగూలీ ఒకడు. కెప్టెన్‌గా భారత జట్టు దశ దిశను మార్చిన ఘనత అతడి సొంతం. అంతేకాదు.. సచిన్ టెండుల్కర్, రాహుల్ ద్రవిడ్‌లతో కూడిన తన సమకాలీన అత్యుత్తమ బ్యాటర్ల జాబితాలో స్థానం సంపాదించాడు దాదా. విదేశీ గడ్డపై తాను ఎదుర్కొన్న ప్రతీ బౌలర్‌పై గంగూలీ ఒకానొక సందర్భంలో పూర్తి ఆధిపత్యం కనబరిచాడు. 1992లో వెస్టిండీస్‌తో వన్డే మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన దాదా.. 1996లో టెస్టుల్లోనూ అరంగేట్రం చేశాడు. పదహారేళ్ల తన సుదీర్ఘ కెరీర్‌లో టీమిండియా తరఫున 113 టెస్టులు ఆడిన గంగూలీ.. పదహారు శతకాల సాయంతో 7212 పరుగులు సాధించాడు. అదే విధంగా.. 311 వన్డేల్లో ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ 11363 పరుగులు చేశాడు. ఇందులో 22 సెంచరీలు, 72 అర్ధ శతకాలు ఉన్నాయి. ఇంతటి అనుభవం, అసాధారణ నైపుణ్యాలు ఉన్న గంగూలీని భయపెట్టిన బౌలర్ ఎవరో తెలుసా?.. దాదానే స్వయంగా ఈ విషయం గురించి మాట్లాడాడు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను ఎదుర్కొన్న బౌలర్లలో తనను ఎక్కువగా భయపెట్టింది ఆస్ట్రేలియా దిగ్గజ పేసర్ గ్లెన్ మెగ్రాత్ అని గంగూలీ తెలిపాడు. తన కెరీర్‌లో ఎదుర్కొన్న అత్యుత్తమ బౌలర్ల జాబితాలో భాగమైన పాక్ పేస్ లెజెండ్ వసీం అక్రం, ఆసీస్ స్పిన్ దిగ్గజం షేన్ వార్న్‌ల పేర్లు కాకుండా దాదా మెగ్రాత్ పేరు చెప్పడం విశేషం. కాగా 1999-2011 మధ్య ఆస్ట్రేలియా అత్యంత పటిష్టమైన జట్టుగా కొనసాగింది. మూడుసార్లు వరుసగా కంగారూ జట్టు వన్డే వరల్డ్‌కప్ అందుకుంది. ఇక ఆసీస్ ప్రధాన బౌలర్లలో ఒకడైన మెగ్రాత్‌ది ఇందులో కీలక పాత్ర. ఈ రైటార్మ్ పేసర్ 1993- 2007 మధ్య ఆస్ట్రేలియా తరఫున 124 టెస్టుల్లో 563 వికెట్లు పడగొట్టాడు. అదే విధంగా.. 250 వన్డేల్లో మెగ్రాత్ 381 వికెట్లు కూల్చాడు. రెండు టీ20 మ్యాచ్‌లలో కలిపి ఐదు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక ఐపీఎల్‌లో ఒకప్పటి ఢిల్లీ డేర్‌డెవిల్స్ ప్రస్తుత ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు మెగ్రాత్ ఆడాడు. క్యాష్ రిచ్ లీగ్‌లో మొత్తంగా 14 మ్యాచ్‌లు ఆడి 12 వికెట్లు తీశాడు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. And Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143